మమ్మల్నెవరు ఆపేది?

నంబర్ ప్లేట్లు లేకుండానే తిరుగుతున్న వాహనదారులు

- తరచూ పట్టుబడుతున్నా మారని తీరు
- నష్టం తప్పదంటున్న పోలీసులు

కూసుమంచి: వాహనాలను గుర్తించేందుకు నంబర్ ప్లేటే అన్ని విధాలుగా ఆధారం. కానీ కొందరు వాటిని నంబర్ ప్లేటేగా లేకుంటే ఏమవుతుందన్న తీరుతో దర్జాగా రోడ్లపైకి వస్తున్నారు. ఇలా వాహన దారులకు అనర్థాలు కలగకుండా వాహనాలకు తప్పక నంబర్‌ప్లేట్ ఉండాలని పోలీసులు, మోటార్ వెహికల్ అధికారులు అవగాహన కల్పిస్తున్నా కొందరిలో మార్పు రావటం లేదు. జరిమానాలు చెల్లిస్తూ యథావిధిగా రోడ్లెక్కుస్తున్నారు. ఇటీవల నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 25 బైకులను రెండు గంటల్లోనే కూసుమంచి పోలీసులు పట్టుకున్నారు. అంటే ఇలా నిత్యం ఎన్ని వాహనాలు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.



కూసుమంచి పోలీసులు ఇటీవల పట్టుకున్న నంబర్‌ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు

టీఆర్‌పైనే నెలల కొద్దీ...

కొత్త వాహనాలు కొనుగోలు చేస్తున్న వారు టీఆర్ (టెంపరర్లీ రిజిస్టర్) నంబర్ పైనే ఏళ్ల వాహనాలు నడుపుతున్నారు. వాహన చట్టం ప్రకారం కొత్త వాహనాన్ని కొనుగోలు చేసిన 30 రోజుల వ్యవధిలో శాశ్వత నంబర్‌ను పొందాల్సి ఉంటుంది. కానీ అలా చేయకుండా టీఆర్ నంబర్‌తోనే కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో అనవసరంగా జరిమానాలు కట్టాల్సి వస్తుంది. ప్రతీ వాహనానికి కచ్చితంగా నంబర్ ఉండాలని, నంబర్‌ప్లేట్ కనిపించేలా వేయించాలని అధికారులు సూచిస్తున్నారు.

నంబర్ లేకుంటే నష్టాలే..



వాహనాలకు నంబర్ అనేది చట్టపరమైన గుర్తింపు. నంబర్‌ప్లేట్ లేకుంటే జరిమానాలు విధించటం, కొన్ని సందర్భాల్లో సీజ్ చేయటం జరుగుతుంది. నంబర్ లేని వాహనాలు చోరీకి గురైనా వాటిని గుర్తించటం కష్టమవుతుంది. చోరీ ఘటనల్లో ఎక్కువగా నంబర్‌లేని వాహనాలే పట్టుబడుతున్నాయి. ఇలా పట్టుబడినప్పుడు ఏమైనా చోరీకి గురైనవి ఉంటే కొనుగోలు చేసిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో వాహనాలు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత తరుణంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తుండగా నంబర్‌లేని వాహనాలపై గట్టి నిఘా ఉంటుంది. దీంతో తనిఖీల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అదేవిధంగా వాహనాలు ప్రమాదాలకు గురైనా ఇన్సూరెన్స్ పొందే అవకాశం కోల్పోవాల్సి వస్తుంది. ప్రమాదాలు జరిగిన ప్రాణాలు కోల్పోయినప్పుడు వారి సమాచారం గుర్తించటం కష్టమవుతుంది. ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలను తగిన ఆధారం లేక గుర్తించలేకపోతుండగా బాధితులకు అన్యాయం జరుగుతుంది.

నంబర్ తప్పనిసరి...



కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వెంటనే నెంబర్‌ను వాహనాలకు తప్పనిసరిగా వేయించుకోవాలి. నెంబర్ లేకుండా వాహనాలు నడపటం చట్టవిరుద్ధం.

– వరప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

నిబంధనలు పాటించాలి...



వాహనదారులు తప్పక నిబంధనలు పాటించాలి. వాహనాలకు నంబర్ లేకుండా రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవు. ఇతరుల వద్ద వాహనాలుకొనుగోలు చేసేముందు నంబర్‌తో సహా మిగతా పత్రాలు సరిచూసుకోవాలి.

– నాగరాజు, ఎస్సై, కూసుమంచి

క్లుప్తంగా

ఖమ్మం మార్కెట్‌లోకి 'హీరో డెస్టినీ 125'



వాహనాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నీరజ, పక్కన ఎండీ రంగనాథ్

ఖమ్మంగాంధీచౌక్: హీరో మోటో కార్ప్ రూపొందించిన డెస్టినీ 125 సీసీ వాహనాన్ని గురువారం ఖమ్మం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఖమ్మంలోని శ్రీశ్రీశ్రీ ఆటోమొబైల్స్ షోరూంలో మేయర్ పునుకొల్లు నీరజ ఈ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ ఆటోమొబైల్స్ ఎండీ రంగనాథ్ మాట్లాడుతూ ఎలాయ్ వీల్స్, సౌకర్యవంతమైన సీటు, విశాలమైన ఫుట్ బోర్డ్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

కామేపల్లి: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి ఆధ్వర్యాన ఇల్లెందు నియోజకవర్గంలోని ఇల్లెందు, గార్ల మండలాల అధ్యక్షులు గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కలిసి సన్మానించారు. ఇల్లందు టౌన్, ఇల్లందు, గార్ల మండలాధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, రామారావు పాల్గొన్నారు.

సీడీసీ చైర్మన్‌కు సన్మానం

కూసుమంచి/ఖమ్మం వన్‌టౌన్: చెరకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్‌గా నియమితులైన యరబోలు సూర్యనారాయణరెడ్డిని గురువారం ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయాల్లో సన్మానించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, కూసుమంచి కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన్ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. నాయకులు ఎండీ హఫీజుద్దీన్, ఎడవెల్లి రాంరెడ్డి, ఖలీమ్, అంజయ్య, సంగయ్య, శ్రీను, మీరా, రాములు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన శ్రీనివాస్‌కు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల డాక్టరేట్ అందుకున్న ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌కు గురువారం హైదరాబాద్ తాజ్‌మహల్ హోటల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఘనంగా సన్మానించారు. అలాగే రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో శ్రీనివాస్‌ను మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు నరసింహ, డాక్టర్ మీసాల మల్లేశం, మండలి తిరుపతన్న, సాయన్న, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదు

నేలకొండపల్లి: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పద్మశ్రీ అవార్డులు బీజేపీ సొంతం కాదన్నారు. బోయిన వేణు, జెర్రిపోతుల సత్యనారాయణ నరేష్ ఉన్నారు.

ఖమ్మంరూరల్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ప్రజాగాయకుడు గద్దర్‌లపై కేంద్ర మంత్రి బండి. సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని వరంగల్‌క్రాస్ రోడ్డులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. వెంకటేష్, క్రాంతి, హరి, రామయ్య, బి.సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

పార్క్‌ను రక్షించండి

ఖమ్మం మామిళ్లగూడెం: దాన్వాయిగూడెం పార్కును కబ్జాదారుల నుంచి రక్షించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. గురువారం పార్టీ నాయకులు పార్కును సందర్శించారు. నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ కార్యదర్శి శిఖర్, చానా, మొహమ్మద్ రఫీ, రెహమాన్, దుర్గనాథ్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

ఖమ్మంరూరల్: మండలంలోని మద్దులపల్లిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలరాజుకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోటాలో మంజూరైన రూ. 9 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సీపీఎం నాయకులు గురువారం పంపిణీ చేశారు. సుదర్శన్‌రెడ్డి, తమ్మినేని కోటేశ్వరరావు, పెంట్యాల. నాగేశ్వరరావు, వసంతరావు, బుచ్చిరాములు, బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ కమిటీకి అభినందన

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సభ్యులు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఆయన తనయుడు యుగంధర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి కమిటీకి అభినందనలు తెలిపారు. కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ఉన్నారు.

కమ్యూనిస్టు కార్యాలయాలు.. ఉద్యమ కేంద్రాలు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హేమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: కమ్యూనిస్టు కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాడతాయని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. గురువారం ముస్తఫానగర్ లోని అల్లిపురం క్రాస్ రోడ్డు వద్ద సీపీఐ కార్యాలయాన్ని హేమంతరావు ప్రారంభించారు. కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని కార్పొరేటర్ బీజీ క్లైమెంట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదుగుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ... దేశంలో అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని, వీటితో ప్రజాస్వామ్యంలో పెనుప్రమాదం చోటు చేసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలకు వలస వెళ్లి ఉంటున్న పేదలకు సైతం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ముడిపెట్టడం తగదన్నారు. నగర కార్యదర్శి జానిమియా, సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏఐటీయూసీ అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, వరదా నర్సింహారావు, ముద్ర బోయిన అప్పారావు, నాయకులు సిద్ది శ్రీనివాస్, మాలకొండయ్య, రామనాథం పాల్గొన్నారు.

అల్లీపురంలో రెవెన్యూ సదస్సు



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉద్యోగులు

ఖమ్మంఅర్బన్: ఇంటి నంబర్లు లేక, విద్యుత్ మీటర్లు, నల్లా కనెక్షన్లు మంజూరు చేయకపోవడంతో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని అల్లీపురానికి ఇటీవల వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. దీంతో మంత్రి సూచన మేరకు 15వ డివిజన్ అల్లీపురంలో కేఎంసీ అధికారులు గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లీపురం, పుట్టకోట, రుద్రమకోట, కొత్తగూడెం ప్రజలు ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లతో పాటు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు దరఖాస్తులు అందజేశారు. మూడు సమస్యలపై 500 పైగా దరఖాస్తులు అందాయని కార్పొరేటర్ రావూరి కరుణ తెలిపారు. ఆర్ఓ శ్రీనివాస్, ఆర్.రాంబాయి, బిల్ కలెక్టర్ వెంకన్న, వీ.వీ.పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంక్రాంతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

నేలకొండపల్లి:దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. కోదుమూరి ఫ్యామిలీ సవా మీ సేవ సంస్థ వారి ఆర్థిక సహకారంతో ఎనేబుల్ ఇండియా ఎస్ఆర్డీఎస్, టీడీజేఏసీ వారి ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో లక్కం నాగేశ్వరీ, చెరువుమాధారంలో గూటి లక్ష్మిలకు మంజూరైన కిరాణం షాపులను గురువారం ఆయన ప్రారంభించారు. చైర్మన్ పీవీ.చలమయ్య, వాసవీ భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, ఏడుకొండలు, భాస్కర్‌రావు, రామకృష్ణ, లక్ష్మి, హుస్సేన్, నాగేశ్వరరావు, నాగరాజు ఉన్నారు.

శిక్షణ ప్రారంభం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని లయన్స్ క్లబ్ భవన్ లో మహిళల స్వయం ఉపాధికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గురువారం బ్యూటీషియన్ కోర్సును క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ ఆచవరపు రాఘవ రెడ్డి ప్రారంభించారు. క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, దుర్గా నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంటయ్య, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, గోంగూర నాగలత, బ్యూటీషియన్ వెన్నెల, అంజలి, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

పద్మశాలీల సమస్యలపై మంత్రి తుమ్మలకు..

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలపై గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావును వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వల్లకాటి రాజకుమార్, అప్పం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ, గుంటి నగేష్, మార్త రమేష్, వేముల బాలరాజు, గంజి శ్రీనివాస్, నాయకులు పాల్గొని చేనేత కార్మికులకు ఉపాధి కల్పనతోపాటు ఫ్యాషన్ టెక్నాలజీ అభివృద్ధి పరిచి సహకార సంఘాలకు చేయూత నివ్వాలని కోరారు.

నిధులు కేటాయించాలని మంత్రి పొంగులేటికి..

ఖమ్మంరూరల్: నగరంలో బంజారా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ రామూర్తినాయక్, రాష్ట్ర బంజారా నాయకులు ఏ.అశోక్‌నాయక్ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు బి.రంజిత్ నాయక్, బాబు, బాణోత్ తారాభాయ్, రూప్‌సింగ్, సాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్: మంత్రి పొంగులేటికి..



ఖమ్మం మామిళ్లగూడెం: మంత్రి తుమ్మలకు..

జీతాలు ఇప్పించాలని వినతి

కూసుమంచి: ఉపాధిహామీ పథకంలో మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు జీతాలు ఇప్పించాలని కోరుతూ ఉద్యోగులు ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వారికి నెలనెలా జీతాలు ఇవ్వటం లేదని, దీంతో వారి కుటుంబాలు గడవటం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఓ అప్పారావు, సిబ్బంది ఉన్నారు.

'డీట్' సమాచార పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ ఆఫ్ కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ప్రారంభించిన 'డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ ఆఫ్ తెలంగాణ' (డీట్) ఉద్యోగ సమాచార పోస్టర్లను ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ జాకీరుల్లా గురువారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సునంద, డా.రమాసత్యవతి, ఏఎల్ఎన్.శాస్త్రి, బానోత్ రెడ్డి, సుధాకర్, వేలాద్రి, ఓంకార్ పాల్గొన్నారు.

వధువుకు పుస్తె, మెట్టెలు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడికి చెందిన యువతి వివాహానికి మాజీ ఉప సర్పంచ్, బీజేపీ నాయకుడు గుత్తా వెంకటేశ్వర్లు చేయూతనిచ్చారు. యువతి నవిత తండ్రి బిక్షం ఇటీవల మృతి చెందగా, నిరుపేద కుటుంబం కావడంతో వెంకటేశ్వరరావు – చంద్రమ్మ దంపతులు పుస్తెమెట్టెలతో పాటు నూతన వస్త్రాలను ఆమె తల్లి నాగమణికి అందచేశారు. వీరబాబు, పోతురాజు రమేష్, జానీ, పోతురాజు ఉపేందర్ పాల్గొన్నారు.

ఈజీఎస్ సిబ్బంది నిరసన

కామేపల్లి: ఉపాధి హామీ సిబ్బంది రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గురువారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసి విధులకు హాజరయ్యారు. తమకు పే స్కేల్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలు, అడ్విన్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఎంపీడీఓ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. ఏపీఓ శ్రీరాణీ, ఈసీ వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాస్, భాస్కర్, బాచింగ్, సుప్రియ, రమేష్‌నాయక్ ఉన్నారు.

బహుమతుల అందజేత

ఖమ్మం మామిళ్లగూడెం: ఏబీవీపీ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు వివేకానంద విద్యానికేతన్ స్కూలులో గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, జిల్లా వ్యవస్థ ప్రముఖ్ రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా ప్రణీత్, నగర సంఘటన కార్యదర్శి సాయి కుమార్, నగర సంయుక్త కార్యదర్శి వీరభద్ర, జోనల్ ఇన్‌చార్జి నాగేషు, స్కూల్ చైర్మన్ వక్కలంక శారద ఉన్నారు.

పథకాలు అందించాలి

తిరుమలాయపాలెం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం నాయకులు దిండు మంగపతి అన్నారు. గురువారం మండలంలోని ఏలువారిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పది రోజుల క్రితం గ్రామ సభలో అర్హులైన వారికి ఇల్లు ప్రకటించి మళ్లీ అధికారులు కొత్త లిస్టు ప్రకటించాని, అడిగితే దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.

'ప్రజలను వంచిస్తున్న ప్రభుత్వం'



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుంచి నిత్యం ప్రజలను వంచిస్తూనే ఉందని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా కాంగ్రెస్ పాలనకు నిరసనగా, హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలను మోసం చేసి, రాష్ట్రాన్ని తిరోగమనంలోకి నెడుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మద్దతుతో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎస్‌కె మక్బూల్, కార్పొరేటర్‌లు పసుమర్తి రామ్మోహన్, కూరాకుల వలరాజు, బుర్రి వెంకట్, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, బోజడ్ల రామ్మోహన్, డోన్‌వాన్ రవి, కొప్పెర నరసింహారావు, రఘు, మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి షకీన పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

ఉద్యోగులకు గుర్తింపు కార్డులు..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐడీ కార్డులను జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు ఉద్యోగులు, సిబ్బంది ఫొటోలను దింపారు. వీరికి త్వరలోనే ఫొటో ఐడీతో ఉన్న గుర్తింపు కార్డును జారీ చేయనున్నారు.

గోడలపై నోటీసులు అంటిస్తే జరిమానా

నగర సుందరీకరణలో భాగంగా కేఎంసీ అధికారులు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై వాల్ ప్రాజెక్ట్‌తో పెయింటింగ్‌లు వేయిస్తుండగా గోడలపై పోస్టర్లు అంటించేందుకు అనుమతులు లేవని కేఎంసీ అధికారులు వెల్లడించారు. ఎవరైనా పోస్టర్లు అంటించినా, వాల్ రైటింగ్‌లు రాసినా వారికి రూ.10 వేల జరిమానా విధించడం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనసాగుతున్న గ్యాంగ్‌వర్క్..

నగరంలో రోడ్లను శుభ్రం చేసే పనిలో భాగంగా కేఎంసీ అధికారులు గ్యాంగ్ వర్క్‌లను కొనసాగిస్తున్నారు. రాపర్తినగర్ బైపాస్ రోడ్డు, కరుణగిరి బ్రిడ్జి, మయూరిసెంటర్ ప్రాంతాల్లో కార్మికులతో రోడ్లు శుభ్రం చేయించారు.

కార్మికులందరికీ ఇన్సూరెన్స్ చేయించాలి..

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గార్డెన్ వర్కర్స్, డ్రైవర్లు, ఇతర కార్మికులందరికీ ఇన్సూరెన్స్ చేయించాలని శానిటరీ సూపర్‌వైజర్, ఎస్‌ఐలను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. కార్మికలకు ఇన్సూరెన్స్ చేయించే బాధ్యత విభాగ సూపర్‌వైజర్లదేనని రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై గురువారం కేఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు సక్రమంగా అమలుచేయాలన్నారు. టీయూటీయూసీఐ నగర కార్యదర్శి కే.శ్రీనివాస్, నాయకులు రమేష్, గురవయ్య, నారాయణ, పార్థు, వెంకన్న, యుగంధర్, దేవా, సావిత్రి, కృష్ణ, నందిని, కుమారి, స్వప్న, వీరబాబు, చారి ఉన్నారు.

సిబ్బందికి వేతనాలు జమ

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు మంజూరయ్యాయి. గత నెల వేతనాలు జమకాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రెజరీ నుంచి వేతనాలు మంజూరి చేయడంతో సాంకేతిక కారణాలతో డిసెంబర్–2024 నెల వేతనాలు సకాలంలో జమ కాలేదు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కేఎంసీ అకౌంట్స్ విభాగం అధికారులు ప్రత్యేక చొరవతో డిసెంబర్ వేతనాలతో పాటు ఈ నెల వేతనాలు కూడా కార్మికుల ఖాతాల్లో జమయ్యాయి. ఈ నెల 29న డిసెంబర్ నెల వేతనాలు జమ కాగా.. జనవరికి సంబంధించిన వేతనాలు గురువారం కార్మికుల ఖాతాల్లో జమ అయినట్లు అధికారులు వెల్లడించారు.

ఆశయ సాధనకు కృషి



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: సీపీఎం నాయకులు రేపాకుల వెంకన్న ఆశయా సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పిండిప్రోలు పంచాయతీ శివారు పాపాయిగూడెంలో వెంకన్న సంస్మరణ సభలో ఆయన స్మారకస్థూపాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి శ్రీను, నాయకులు బషీరుద్దిన్, శివలింగం, నరసయ్య, స్వామి, ఉమేష్, రమేష్, మంగతాయి, వెంకన్న, పద్మనాభల సుధాకర్, సొసైటీ డైరెక్టర్ చల్ల వెంకటేశ్వర్లు ఉన్నారు.

సామూహిక సీమంతాలు



గర్భిణులతో కార్పొరేటర్ రమా, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 51వ డివిజన్ లో స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో సామూహిక సీమంత వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం గర్భిణులకు పూలు, పండ్లు, చీరెతో ఒడి నింపారు. ఆర్పీలు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: జమాఅత్ – ఏ – ఇస్లామీ హింద్(జేఐహెచ్) నాయకులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిశారు. ఈ సందర్భంగా తాము చేపడుతున్న సహాయ కార్యక్రమాలు, మున్నేటి వరదల సమయాన బాధితులకు అండగా నిలిచిన తీరును వివరించి డైరీ అందజేశారు. అలాగే, డీపీఆర్వో మహమ్మద్ అబ్దుల్ గౌస్, జిల్లా మైనార్టీ అధికారి పురంధర్‌ను కూడా కలిశారు. జేఐహెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా, అబ్రార్ అలీ, మలిక్, ఎజాస్, మొయినోద్దీన్ ఉన్నారు.

బిల్లులు చెల్లించాలి

ఖమ్మంఅర్బన్: నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్, సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్‌టీయూ ఖమ్మం అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రవికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వెంకటేశ్వర్లు, గోపాలస్వామి, రాములు, అచ్యుతరావు, నవీన్ కుమార్, మురళి, సత్యనారాయణ, ప్రసాద్, రాంబాబు, రమేష్, ఝాన్సీ రాణి, సుజాత, ధనలక్ష్మి, వెంకట కుమారి, సునీత, కళ్యాణి, కరుణ తదితరులు ఉన్నారు

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో నిర్వహించే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం కోరారు. ఈ మేరకు గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగాల రవికుమార్, కనకరాజు, నారుమల్ల వెంకన్న ఉన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



నేలకొండపల్లి: నివాళులర్పిస్తున్న వైద్య సిబ్బంది



కూసుమంచి: జీళ్లచెరువులో..



కామేపల్లిలో..



ఖమ్మంగాంధీచౌక్: స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు